సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గంగుల

కార్పొరేషన్, నవంబర్ 5: కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎంపికైన 117 మంది లబ్ధిదారులకు మంగళవారం ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తన క్యాంపు కార్యాలయంలో రూ.27,73,592 విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ చెక్కులు లబ్ధిదారులకు ఎంతో ఉపయోగపడుతాయని తెలిపారు. కార్యక్రమంలో నగర మేయర్ సునీల్‌రావు, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, కార్పొరేటర్లు ఐలేందర్ యాదవ్, ఎదుల్ల రాజశేఖర్, నాంపల్లి శ్రీనివాస్, నాయకులు తుల బాలయ్య, మహేశ్, సుధగోని కృష్ణగౌడ్, దుర్వేడు మాజీ ఉపసర్పంచ్ సుంకిశాల సంపత్‌రావు, మాజీ సర్పంచ్ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిధి

పాతర్లపల్లిలో లబ్ధిదారుకు సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

ఇల్లందకుంట, నవంబర్ 5: సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం లాంటిదని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి పేర్కొన్నారు. ఇల్లందకుంట మండలంలో 115 మందికి రూ.2,66 లక్షలు, జమ్మికుంటలో 87 మందికి రూ.22,40 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు కాగా, మంగళవారం లబ్ధిదారుల ఇండ్లకు స్వయంగా వెళ్లి అందజేశారు. ఆయన వెంట జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు, మాజీ ఎంపీపీ పావనీవెంకటేశ్, మాజీ సర్పంచులు మొగిలి, రాజిరెడ్డి, వెంకటస్వామి, రజితావాసుదేవరెడ్డి, దిలీప్‌రెడ్డి, మానసా మహేందర్, రాజు, మల్లయ్య, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఉపాధ్యక్షులు కొమురెల్లి, వీరస్వామి, మాజీ ఎంపీటీసీలు ఓదెలు, చిన్నరాయుడు, విజయకుమార్, రాంస్వరణ్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రాజిరెడ్డి, కౌశిక్, నరేందర్ తదితరులు ఉన్నారు.

వచ్చే నెలలో అందుబాటులోకి ఇంటిగ్రేటెడ్ మార్కెట్

పద్మనగర్‌లోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులను పరిశీలిస్తున్న మేయర్ సునీల్‌రావు

కార్పొరేషన్, నవంబర్ 5: పద్మనగర్‌లో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ అభివృద్ధి పనులను పూర్తి చేసి వచ్చే నెలలో ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు తెలిపారు. హైజెనిక్ కండీషన్‌లో శుభ్రతతో కూడిన ఆహార పదార్థాలను ప్రజలకు అందించాలనే గొప్ప సంకల్పంతో నగరంలో నాలుగు చోట్ల అన్ని సౌకర్యాలతో మార్కెట్లు నిర్మిస్తున్నట్లు చెప్పారు. మంగళవారం పద్మనగర్‌లో రూ.14 కోట్లతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, పద్మనగర్‌లో చేపట్టిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు తుది దశకు వచ్చాయన్నారు. కార్యక్రమంలో కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, ఎస్ఈ రాజ్‌కుమార్, ఈఈ సుబ్రహ్మణ్యం, ఏఈలు, ఏజెన్సీ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఇళ్ల జాబితా రూపొందించాలి

కలెక్టరేట్, నవంబర్ 5 : నేటి నుంచి ప్రారంభమయ్యే సమగ్ర సర్వేలో భాగంగా రూపొందించే ఇళ్ల జాబితా పకడ్బందీగా ఉండాలని అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ సూచించారు. మంగళవారం అదనపు కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ప్రత్యేకాధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో సర్వే ఏర్పాట్లపై టెలిఫోన్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. అధికారులకు పలు సూచనలు చేశారు.

విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే

- నిత్య విద్యార్థిలా నేర్చుకుంటూ ఓపికతో పాఠాలు చెప్పాలి
- కలెక్టర్ పమేలా సత్పతి
- ప్రభుత్వ పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులకు వర్క్‌షాప్ ప్రారంభం

మాట్లాడుతున్న కలెక్టర్ పమేలా సత్పతి

కమాన్‌చౌరస్తా, నవంబర్ 5 : విద్యార్థులకు సులభమైన పద్ధతుల్లో పాఠాలు బోధిస్తూ వారిని జ్ఞానవంతులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోని సైన్స్ ఉపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖ, రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ బెంగళూరు ఆధ్వర్యంలో వర్క్ షాప్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయులు నిత్య విద్యార్థిలా నేర్చుకుంటూ.. ఓపికతో పాఠాలు చెప్పాలన్నారు. వెనుకబడిన పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి మార్గ నిర్దేశనం చేయాలన్నారు. అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ మాట్లాడుతూ, ప్రయోగాన్ని, విజ్ఞాన అంశాలను జోడించి పాఠాలు చెప్పాలని సూచించారు. తద్వారా మరిచిపోయే అవకాశం ఉండదన్నారు. ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్ టీచర్లకు మార్గనిర్దేశనం చేశారు. అనంతరం జిల్లా విద్యాఖాధికారి జనార్దన్ రావు మాట్లాడుతూ, వర్క్ షాప్‌లో సరళమైన బోధనా పద్ధతులు, సైన్స్ అంశాలపై మొదటి రెండు రోజులు భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు, చివరి రెండు రోజులు బయాలజీ ఉపాధ్యాయులకు అవగాహన కల్పిస్తారని తెలిపారు. కార్యక్రమంలో క్వాలిటీ కోఆర్డినేటర్ కర్ర అశోక్‌రెడ్డి, డి.సి.ఇ.బి. కార్యదర్శి మారం స్వదేశీ కుమార్, సైన్సు అధికారి చాడ జయపాల్ రెడ్డి, మండల విద్యాధికారి ప్రమోద, జెండర్ ఈక్విటీ కో ఆర్డినేటర్ డా. కృపారాణి, రిసోర్సు పర్సన్లు డా. వీ జయతీర్థరావు, పద్మ ప్రభు, పీర్షవళి, కరీమా అంజూమ్, కె.ఎస్. అనంతాచార్య, ఎం. శ్రీనివాస్, ఓదెలు కుమార్, వివిధ మండలాల పాఠశాలల నుంచి 220 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు ఎస్‌పీఎఫ్ ట్రస్టు చేయూత

- రూ.లక్షా 30 వేల ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్ పత్రాలు అందజేత

చిన్నారులకు ఫిక్స్‌డ్ బాండు పత్రాలు అందజేస్తున్న ఎస్‌పీఎఫ్ ట్రస్టు చైర్మన్, అడిషనల్ కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్, ట్రస్టు సభ్యులు

మానకొండూర్, నవంబర్ 5: మండల కేంద్రానికి చెందిన నిరుపేద దళిత దంపతులు కోండ్ర పవన్‌కళ్యాణ్– ప్రహర్ష ఇటీవల అకాల మరణం చెందడంతో వారి సంతానం ఆద్యశ్రీ, అయాన్స్ అనాథలయ్యారు. ఆ చిన్నారుల దీనస్థితిని తెలుసుకున్న శ్యాంప్రసాద్ ఫ్రెండ్స్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్టు (ఎస్‌పీఎఫ్), జగిత్యాల మిత్ర బృందం అండగా నిలిచారు. మంగళవారం చిన్నారులు చదువుతున్న మానకొండూర్‌లోని వేద పాఠశాలకు ట్రస్టు సభ్యులు చేరుకున్నారు. వారి స్కూల్ ఫీజు చెల్లించారు. అలాగే చిన్నారుల భవిష్యత్ కోసం వారి పేరుపై లక్షా 30 వేల రూపాయలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి సంబంధిత బాండ్ పత్రాలను పాఠశాల కరస్పాండెంట్, పిల్లల బంధువుల సమక్షంలో చిన్నారులు కోండ్ర ఆద్యశ్రీ, కోండ్ర అయాన్స్‌కు అందజేశారు. కార్యక్రమంలో శ్యాంప్రసాద్ ఫ్రెండ్స్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్, అడిషనల్ కలెక్టర్ జీవీ శ్యాంప్రసాద్‌లాల్, స్టేట్ ఆడిట్ డిప్యూటీ డైరెక్టర్ చార్ల వేణుమాధవ్, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గోనే శ్రీనివాస్, జగిత్యాల మిత్ర బృందం ప్రతినిధులు మేఘరాజు, కుమార్, జీ శ్రీనివాస్, హుస్నాబాద్ ఏసీపీ వాసాల సతీశ్, ఉదయ్‌కిరణ్‌రావు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పాలనలో కమ్ముకున్న చీకట్లు

- నగరంలో రోడ్లు, వీధిదీపాలకు మరమ్మతులు చేయించని సర్కారు
- విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్

కార్పొరేషన్, నవంబర్ 5: నగరంలో బీఆర్ఎస్ హయాంలో పండుగల సమయంలో రోడ్లపై వెలుగులు విరజిమ్మితే, కాంగ్రెస్ పాలనలో చీకట్లు కమ్ముకుంటున్నాయని బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ విమర్శించారు. కనీసం వీధి దీపాల మరమ్మతులకు సైతం ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేదని ఆరోపించారు. మంగళవారం స్థానిక 37వ డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్ హయాంలో ఎంతో అద్భుతంగా కేబుల్ బ్రిడ్జి నిర్మించి దానిపై వీధిదీపాలు, డిజిటల్ లైట్లు ఏర్పాటు చేసి ఆహ్లాదంగా మార్చామన్నారు. పది నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అక్కడ చీకట్లను నింపిందన్నారు. అక్కడ లైట్లకు కనీసం మరమ్మతులు చేయించే పరిస్థితి కూడా లేదన్నారు. అలాగే, ఎన్‌టీఆర్ చౌరస్తా నుంచి ఒద్యారం వరకు సుడా ద్వారా సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశామని, వాటిల్లోనూ సగం లైట్లు వెలగడం లేదని తెలిపారు. కనీసం వాటికి మరమ్మతులు చేయించి వెలిగించాలన్న ఆలోచన కూడా సుడా చేయడం లేదని, ఇందుకు ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేదన్నారు. బీఆర్ఎస్ హయాంలో నగరంలో 14 చౌరస్తాలను సుందరీకరణ చేసి అద్భుతంగా తీర్చిదిద్దామన్నారు. వీటిల్లో కొన్నిచోట్ల మరమ్మతులు అవసరం పడగా, కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. నగరంలోని ఎన్‌టీఆర్ చౌరస్తా నుంచి పద్మనగర్ బైపాస్ రోడ్డులో భారీ గుంతలు పడి ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నా చిన్న పాటి మరమ్మతులు కూడా చేయించడంలో కాంగ్రెస్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. నగరంలో ఆర్ అండ్‌బీ రోడ్ల విషయంలోనూ ఇదే పరిస్థితి నెలకొన్నదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే వీటికి మరమ్మతులు చేయించాలన్నారు. లేకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శ్రమదానం ద్వారా మరమ్మతు పనులు చేయిస్తామని తెలిపారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు ప్రశాంత్‌రెడ్డి, చేతి చంద్రశేఖర్, ఆరె రవిగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, షౌకత్ పాల్గొన్నారు.

రోడ్లపై అమ్మేవారిని మార్కెట్ షెడ్డుకు తరలించాలి

కార్పొరేషన్, నవంబర్ 5: నగరంలోని ఎస్ఆర్ఆర్ కళాశాల సమీపంలో రోడ్లపై కూరగాయలు, ఇతర వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిని కళాశాల పక్కనే నిర్మించిన కూరగాయల మార్కెట్ షెడ్డుకు తరలించాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. మంగళవారం కూరగాయాల మార్కెట్ షెడ్డును కలెక్టర్ పరిశీలించారు. చౌరస్తాలో రోడ్లపైనే చిరు వ్యాపారులు అమ్మకాలు జరుపడం వల్ల తీవ్ర ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, మున్సిపల్ డీఈ వెంకటేశ్వర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్ పరశురాం పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు కృషి చేయాలి

కలెక్టరేట్, నవంబర్ 5: త్వరలో జరుగబోయే పట్టభద్రులు, ఉపాధ్యాయుల శాసన మండలి ఎన్నికల్లో ఓటు వేసేందుకు అర్హులైన వారు ఓటరుగా నమోదు చేసుకునేలా, రాజకీయ నేతలు, ఉపాధ్యాయులు కృషి చేయాలని డీఆర్‌వో, ఓటు నమోదు అధికారి బి.వెంకటేశ్వర్లు సూచించారు. జిల్లాలోని పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులతో ఎమ్మెల్సీ ఎన్నికలపై మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జిల్లాలోని 16 మండలాల్లో ఆఫ్‌లైన్‌లో 210, ఆన్‌లైన్‌లో 58,657 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఉమ్మడి నాలుగు జిల్లాల్లో 2,60,044 మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదైనట్లు వెల్లడించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లుగా 271 మండలాల్లో 18,913 మంది దరఖాస్తు చేసుకున్నట్లు పేర్కొన్నారు. జిల్లా నుంచి 2,959 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.

చలో హైదరాబాద్ జయప్రదం చేయాలి

కలెక్టరేట్, నవంబర్ 5 : రాష్ట్రంలోని దివ్యాంగులకు ఆసరా పెన్షన్ మొత్తం రూ.6 వేలకు పెంచాలనే డిమాండ్‌తో ఈనెల 26న తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమం విజయవంతం చేయాలని దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పి.మనోహరస్వామి పిలుపునిచ్చారు. కార్యక్రమ సమాయత్త సమీక్షలో భాగంగా మంగళవారం నగరంలోని మంకమ్మతోటలో గల ఆసంఘం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రతినిధి మాడుగుల గోపాల్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పవన్‌కుమార్, ముడుపు బాలరాజు, నాయకులు పాల్గొన్నారు.

చైర్మన్ల స్వగ్రామంలో ప్రారంభం కాని కొనుగోళ్లు

గంగాధర, నవంబర్ 5 : గంగాధర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జాగిరపు రజితాశ్రీనివాస్‌రెడ్డి, కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు స్వగ్రామం కురిక్యాలలో ధాన్యం కొనుగోళ్లు లేక రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. కురిక్యాల గ్రామంలో 20 రోజుల క్రితం కేంద్రాన్ని ప్రారంభించారని, గ్రామంలో ఇద్దరు చైర్మన్లు ఉన్నా ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం కాకపోవడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేంద్రంలో దళారులు బహిరంగంగా లారీలను ఏర్పాటు చేసి తక్కువ ధరకు అక్రమంగా ధాన్యం కొనుగోలు చేసినా పట్టించుకోవడం లేదని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసేలా చూసి రైతులను ఆదుకోవాలని డిమాండు చేశారు.

కరీంనగర్‌ను రెండో రాజధాని చేయాలి

తెలంగాణచౌక్, నవంబర్ 5: ప్రభుత్వం రాష్ట్రానికి రెండో రాజధాని ఏర్పాటు ఆలోచన ఉంటే కరీంనగర్‌ను ఎంపిక చేయాలని ప్రజా మిత్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కొరివి వేణుగోపాల్ డిమాండ్ చేశారు. నగరంలోని ప్రెస్ భవనంలో మంగళవారం ప్రజా మిత్ర కమిటీ సభ్యులతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉత్తర తెలంగాణ జిల్లాలకు కరీంనగర్ కేంద్ర బిందువుగా ఉందన్నారు. భౌగోళికంగా, వనరుల ప్రకారం చూసినా కరీంనగర్‌కు రెండో రాజధానికి అవసరమైన అన్ని అర్హతలు ఉన్నాయని తెలిపారు. ప్రజలు, ప్రజా సంఘాలు కరీంనగర్‌ను రెండో రాజధానిగా చేయాలనే డిమాండ్‌తో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బోయినపల్లి చంద్రయ్య, శ్రీధర్, రవీందర్, రాంరెడ్డి పాల్గొన్నారు.

కుంట కట్టకు బీఆర్ఎస్ నాయకుల మరమ్మతులు

మానకొండూర్ రూరల్, నవంబర్ 5: వేగురుపల్లిలోని పోచమ్మ కుంట కట్టకు మంగళవారం బీఆర్ఎస్ నాయకులు మరమ్మతులు చేయించారు. కట్టకు గండి పడగా అధికారులకు విన్నవించినా ఎవరూ పట్టించుకోకపోవడంతో ఎస్సీ కాలనీ వాసులు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు పడాల సతీశ్ గౌడ్‌కు దృష్టికి తీసుకువెళ్లగా, వెంటనే స్పందించి ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సాయంతో గ్రామానికి చెందిన నాయకులు కట్టకు మరమ్మతులు చేయించగా, కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. మాజీ సర్పంచ్ ముద్దసాని శ్రీధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పొన్నం మల్లయ్య, మాజీ ఉప సర్పంచ్ పడాల ఆంజనేయులు, నాయకులు అభిలాష్, పుల్లయ్య, ఇట్టవేని సంపత్, మల్లారెడ్డి, రాంరెడ్డి, ఆసరి రమేశ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

దళితబంధు నిధులు విడుదల చేయాలని వినతి

హుజూరాబాద్, నవంబర్ 5: హుజూరాబాద్ నియోజకవర్గంలో రెండోవిడుత దళితబంధు డబ్బులు అందని 5600 కుటుంబాలకు నిధులు విడుదల చేయాలని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నియోజకవర్గ ఇన్‌చార్జి రాచపల్లి సాగర్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు సంఘం నాయకులతో కలిసి హైదరాబాద్‌లో మంత్రి శ్రీధర్‌బాబు, రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగగిరి ప్రీతంకు వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పుల్యాల నరేశ్, జిల్లా కార్యదర్శి సలిగంటి సతీశ్, మండల నాయకులు పాల్గొన్నారు.

పాండవుల గుట్ట మట్టి తవ్వకాలపై అధికారుల విచారణ

హుజూరాబాద్ టౌన్, నవంబర్ 5: మండలంలోని రంగాపూర్, సిర్సపల్లి శివారులోని పాండవుల గుట్ట సమీపంలో అసైన్డ్ భూమిలో అక్రమంగా మట్టి తవ్వకాలు జరుపుతున్నారనే ఫిర్యాదుపై అధికారులు స్పందించారు. మంగళవారం హుజూరాబాద్ ఆర్డీవో రమేశ్ బాబు, డిపార్ట్‌మెంట్ ఆఫ్ మైనింగ్ అండ్ జియాలజీ అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్. రామాచారి ఆధ్వర్యంలో అధికారులు విచారణ చేశారు. పాండవుల గుట్ట సమీపంలో నిర్వహిస్తున్న క్రషర్లు, క్వారీల పరిధిని పరిశీలించారు. హనుమాన్(ప్రీతి),శాంభవి క్రషర్లను డీఫాల్టర్లుగా గుర్తించారు. శాంభవి క్రషర్ ప్యూజులు తొలగించి, విద్యుత్ కనెక్షన్లు తొలగించేందుకు, తదుపరి చర్యలకు విద్యుత్ శాఖ అధికారులకు సిఫారసు చేశారు. అలాగే అనుమతిలేకుండా జరిపిన మట్టితవ్వకాలపై డీబీఎల్ కంపెనీకి ఇదివరకే రూ.1.35కోట్ల ఫైన్ విధించినట్టు అధికారులు తెలిపారు. మరోసారి ఇలాంటి ఘటనలు జరుగకుండా చూసుకోవాలని డీబీఎల్ కంపెనీ సిబ్బందిని హెచ్చరించారు. కాగా, అధికారులు సమాచారం ఇవ్వకుండా విచారణకు రావడంతో ఫిర్యాదు చేసిన రైతులు హాజరుకాలేదు. దీంతో పూర్తిగా విచారణ జరుపకుండానే అధికారులు వెనుదిరిగారు. ఇక్కడ తహసీల్దార్ కనకయ్య, ఆర్ఐలు శేఖర్, రంజిత్, మండల సర్వేయర్ వంశీకృష్ణ, తదితర సిబ్బంది ఉన్నారు.

139 బీసీ కులాలు ఏకం కావాలి

శంకరపట్నం, నవంబర్ 5: కుల గణనలో 139 బీసీ కులాలు ఏకం కావాలని బీసీ ఆజాద్ యూత్ ఫెడరేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి బొంగోని అభిలాష్ గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం మండలకేంద్రంలో ఆయన మాట్లాడారు. కుల గణనలో బీసీ కులాలకు చెందిన అన్ని వర్గాలు పాల్గొనాలని సూచించారు.

రోడ్డు పనులు పూర్తి చేయడంలో నిర్లక్ష్యం

మధురానగర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

గంగాధర, నవంబర్ 5 : రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు కంకణాల విజేందర్‌రెడ్డి, ఆకుల మధుసూదన్ అన్నారు. మంగళవారం మండలంలోని మధురానగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, కొండాపూర్ నుంచి విలాసాగర్ వయా చిన్న ఆచంపల్లి వరకు రోడ్డు నిర్మాణానికి 2022లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.2.76 కోట్లు మంజూరు చేసిందన్నారు. కాంట్రాక్టర్ ఆచంపల్లి నుంచి విలాసాగర్ వరకు 3 కిలో మీటర్ల మేర పనులు పూర్తి చేసి మరో 1200 మీటర్ల పనులు అర్ధాంతరంగా వదిలేశాడని పేర్కొన్నారు. నిధులు మంజూరైనా పనులు పూర్తి చేయడంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వహిస్తున్నాడని చెప్పారు. పనులు పూర్తి కాకపోవడంతో గతంలో కురిసిన వర్షాలకు రోడ్డు పూర్తిగా దెబ్బతిని ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయించాలని కోరారు. ఇక్కడ నాయకులు మేచినేని నవీన్‌రావు, వేముల అంజి, వేముల దామోదర్, రామిడి సురేందర్, జోగు లక్ష్మీరాజం, సామంతుల శ్రీనివాస్, మామాడిపెల్లి అఖిల్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★ I, BANOVATH SANGEETHA alias SANGEETHA BANOTH, W/o. Banovath Rajesh, R/o. 6-42, Potharam, Kathalapur, Mandal Jagitial, Telangana-505 306. Changed My Name to BANOVATH SANGEETHA.
NT-339382

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

ఇన్‌స్పెక్టర్ల ఔదార్యం

రాంనగర్, నవంబర్ 5: వరంగల్ ఆటోనగర్‌కు చెందిన ఇన్‌స్పెక్టర్ సైరి రాజేశ్ అనారోగ్యంతో గత ఫిబ్రవరిలో మృతి చెందగా, అతడి కుటుంబానికి 2009 బ్యాచ్ ఇన్‌స్పెక్టర్లు అండగా నిలిచి ఔదార్యాన్ని చాటారు. తమవంతుగా రూ. 4 లక్షలు సమకూర్చి, మంగళవారం రాజేశ్ భార్య రాధ, కూతురు హాసిని, కొడుకు కార్తికేయకు చెక్కు రూపకంగా అందజేశారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్లు రమేశ్, శ్రీనివాస్, సంతోష్ కుమార్, విజయ్ కుమార్, కోటేశ్వర్, ప్రదీప్ కుమార్, స్వామి, వెంకటేశ్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల మృతి

రామడుగు, నవంబర్ 5 : కిష్టాపూర్ క్రాస్‌రోడ్డు సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందారు. ఎస్ఐ శేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన సామంతుల శివాజీ(24), నీలం అరుణ్(20) ఇద్దరూ మంగళవారం వెదిర నుంచి రామడుగు వైపు ద్విచక్ర వాహనంపై వస్తుండగా, ఎదురుగా వేగంగా వచ్చిన టాటా బొలెరో(టీఎస్22 టి 2197) వాహనం బలంగా ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. శివాజీ అక్కడికక్కడే మృతి చెందాడు. అరుణ్‌ను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానకు తరలించగా అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. పోస్టుమార్టం కోసం మృతదేహాలను ప్రభుత్వ దవాఖానకు తరలించి, కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

చెకుముకి టాలెంట్ టెస్ట్ ప్రతుల ఆవిష్కరణ

కమాన్‌చౌరస్తా, నవంబర్ 5 : చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ గోడ ప్రతులను కలెక్టర్ పమేలా సత్పతి క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా జన విజ్ఞాన వేదిక అధ్యక్షుడు ఆర్ వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ, ఈ పరీక్ష 8, 9, 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పాఠశాల, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలుగు, ఇంగ్లిషు మాధ్యమాల్లో పాఠశాల స్థాయి పరీక్ష ఈ నెల 7న ఉంటుందని తెలిపారు. ప్రశ్న పత్రాలు కావాల్సిన వారు జేవీవీ కార్యాలయంలో తీసుకోవచ్చని, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు తెలిపారు. వివరాల కోసం 9490300725, 6304704413, 9703295685 సెల్ నంబర్లలో సంప్రదించాలని కోరారు.

గౌరవెల్లి ప్రాజెక్టు భూసేకరణపై గ్రామ సభ

చిగురుమామిడి, నవంబర్ 5: నవాబ్ పేట్ గ్రామంలో గౌరవెల్లి ప్రాజెక్టు కెనాల్ భూ సేకరణ నోటిఫికేషన్‌పై గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమానికి ఎల్ ఏ ఆర్ అండ్ ఆర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్. కిరణ్‌ప్రకాశ్ హాజరయ్యారు. గ్రామంలో కెనాల్ కోసం భూమి కోల్పోతున్న రైతుల వివ